keratam.in
కెరటం న్యూస్
(సామాన్యుడి ఆయుధం)
www.digital.keratam.in
బుధవారం, 19 జూలై 2023


# జిల్లాకు భారీ వర్ష సూచన

- రానున్న మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం
- జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి
- అత్యవసరం అయితే తప్ప ఇండ్ల నుండి బయటకు రావొద్దు
- అత్యవసర సమయంలో 08744-241950 కంట్రోల్ రూము నంబర్‌కు కాల్ చేయాలి
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక అలా



**శామ్, జూలై18(కెరటం ప్రతినిధి)**

జిల్లాలో రానున్న మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయితే తప్ప ఇండ్ల నుండి బయటకు రావొద్దని, అత్యవసర సమయంలో 08744-241950 కంట్రోల్ రూము నంబర్‌కు కాల్ చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డా ప్రియాంక అలా తెలిపారు. భారీ వర్ష సూచన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు. జిల్లాలో రానున్న మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించినట్లు ఆమె తెలిపారు. భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అత్యవసరం అయితే తప్ప ఇండ్ల నుండి బయటకు రావొద్దని కలెక్టర్ సూచించారు. ఏదైనా అత్యవసర సమయంలో కలెక్టరేట్‌లో ఏర్పాటు 08744-241950 కంట్రోల్ రూము నంబర్‌కు కాల్ చేయాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. కంట్రోల్ రూము 24 గంటలు పని చేస్తుందని చెప్పారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆమె స్పష్టం చేశారు. వర్షాల వల్ల వాగులు, వంకలు పొంగి పొర్లే అవకాశం ఉందని దాటే ప్రయత్నం చేయొద్దని ప్రమాదం పొంచి ఉన్నట్లు చెప్పారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.

భారీ వర్షాల నేపథ్యంలో

# అప్రమత్తంగా ఉండాలి



- అధికారులు అందుబాటులో ఉండాలి
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

2



పట్టాలు రాని రైతులు

# అధైర్యపడకండి..

- సర్వే చేసిన రసీదులు క్యాంప్ కార్యాలయంలో సమర్పించాలి
- నియోజవర్గంలో అర్హులందరికీ పోడు భూములకు హక్కు పత్రాలు అందజేత
- రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు

**శామ్, జూలై18(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం ఏడు మండలాలలోని ఆదివాసి గిరిజన రైతులు పోడు భూములు సర్వే నిర్వహించి పట్టాలు రానివారు ఎవరైనా ఉంటే వారి వద్ద ఉన్న రసీదులు తీసుకువచ్చి మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజవర్గంలోని అన్ని మండలాల్లో అర్హులైన రైతులకు పోడు భూములకు హక్కు పత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు. పోడు భూములకు సర్వే జరిగి హక్కు పత్రాలు రాని వారు ఉంటే సర్వే రశీదులను క్యాంప్ కార్యాలయంలో సమర్పించాలని రేగా కాంతారావు సూచించారు.

# సీతంపేట బ్రిడ్జి నిర్మాణం ఎప్పుడు..!?

- నత్తనడకన సాగుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులు
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్



**శామ్, జూలై18(కెరటం ప్రతినిధి)**

సుజాతనగర్ మండల కేంద్రం నుంచి సీతంపేట బంజర తదితర గ్రామాలకి వెళ్లేందుకు ఆరు కోట్ల వ్యయంతో నిర్మాణం తలపెట్టిన సీతంపేట బ్రిడ్జి నత్తనడకన సాగుతుందని బీఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు.మంగళవారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి సీతంపేట వద్ద నిర్మాణం జరుగుతున్న బ్రిడ్జి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న బ్రిడ్జి వర్షాల దాటికి కుప్పకూలిపోయిందని,ఆ బ్రిడ్జి స్థానంలో నూతన బ్రిడ్జి నిర్మాణం కోసం 6 కోట్ల పైగా వ్యయంతో 2021లో పనులు ప్రారంభించారని తెలిపారు.నిధులు కేటాయించి సంబంధిత అధికారులు చేతులు దులుపుకోవడంతో పనులు జరగడంలేదని ఆరోపించారు.గతంలో ఉన్న సీతంపేట బ్రిడ్జి కృంగిపోయిందని,కొత్త బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించి రెండు సంవత్సరాలు దాటిన ఇంకా బ్రిడ్జి కట్టడం పనులు పూర్తి కాకపోవడంతో సుజాతనగర్ మండలం నుంచి బ్రిడ్జి మీదుగా వెళ్లవలసిన సీతంపేట బంజర, గోల్కొండ,రెడ్డిపాలెం,కోమటి పల్లి తదితర చుట్టు పక్కల గ్రామాలకు సంబంధాలు తెగిపోయాయని దీంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఆరు కోట్ల పైగా వ్యయంతో నిర్మాణం జరుగుతున్న పనులపై సంబంధిత అధికారులు ఏమాత్రం పర్యవేక్షణ చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.నిర్మాణం కోసం పనులు కేటాయించి సంవత్సరం దాటుతున్నప్పటికీ పనులు జరగడం లేదని అన్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని పనులు సక్ర మంగా, నాణ్యతతో జరిగేలా చర్యలు తీసుకోవాలని బహు జన్ సమాజ్ పార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్‌రావు, మండల అధ్యక్షుడు గుండేటి ఆదినారాయణ, జిల్లా కార్యద ర్శులు మాలోత్ వీరు నాయక్, చెనిగారపు నిరంజన్ కుమార్, తాటిపాముల హరిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో

# పదవుల పంట..

- కొత్తగూడెం యువజన కాంగ్రెస్ కమిటీల నియామకం
- మండల, టౌన్ కమిటీలు నియమించిన డిసిసి అధ్యక్షులు పోదెం వీరయ్య
- నియామక పత్రాలు అందజేసిన కొత్తగూడెం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గద్దం రాజశేఖర్

2

# కాంగ్రెస్‌లో పదవుల పంట..

- కొత్తగూడెం యువజన కాంగ్రెస్ కమిటీల నియామకం
- మండల, టౌన్ కమిటీలు నియమించిన డిసిసి అధ్యక్షులు పోదెం వీరయ్య
- నియామక పత్రాలు అందజేసిన కొత్తగూడెం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్




**శామ్, జూలై18(కెరటం ప్రతినిధి)**
కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా రాష్ట్రంలో ఉన్న అన్ని విభాగాల్లో పదవులను భర్తీ చేస్తూ.. పదవుల పంట పండిస్తోంది కాంగ్రెస్ పార్టీ. దీనిలో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గ వ్యాప్తంగా యువజన కాంగ్రెస్ మండల, టౌన్ కమిటీలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పోదెం వీరయ్య నియమించారు. కొత్తగూడెం నియోజకవర్గంలోని కొత్తగూడెం టౌన్, పాల్వంచ టౌన్, లక్ష్మీదేవిపల్లి మండలం, పాల్వంచ రూరల్ మండల అధ్యక్షులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పోదం వీరయ్య ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్ నియామక పత్రాలను అందజేశారు. కొత్తగూడెం టౌన్ మహమ్మద్ ఉస్మాన్ అలీ, పాల్వంచ టౌన్ హెచ్ మధు, లక్ష్మీదేవిపల్లి మండలం బట్టు అరుణ్, పాల్వంచ మండలం భూక్య గిరి ప్రసాద్‌ని అధ్యక్షులుగా నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు పోదెం వీరయ్య మాట్లాడుతూ రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి యువత పెద్ద ఎత్తున కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. యువత తలుచుకుంటే ఏదైనా చేయగలరని, పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన నాయకులను పార్టీ పదవులు ఇచ్చి గౌరవిస్తుందని తెలియజేశారు. అనంతరం కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ పిలుపు మేరకు అనేక కార్యక్రమాలను చేపడుతున్న క్రమంలో ప్రస్తుతం హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ ని నియోజకవర్గంలోని ప్రతి గడపకి చేర్చాల్సిన బాధ్యత యువజన కాంగ్రెస్పై ఉందని ఇప్పుడు ఎన్నుకోబడినటువంటి అధ్యక్షులు తప్పకుండా వారికి ఇచ్చినటువంటి పదవులకు తగ్గ న్యాయం చేస్తారని వారిపై ఎంతో నమ్మకం ఉందని తెలియజేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన యువజన కాంగ్రెస్ కమిటీ సభ్యులు తమను నియమించడం పట్ల టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పోదెం వీరయ్యకు, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, మాజీ ఎమ్మెల్సీ, టిపిసిసి ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావుకు, పలువురి ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తామని, పార్టీ తమపై ఉంచిన నమ్మకాన్ని కాపాడుకుంటామని, రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.



## భారీ వర్షాల నేపథ్యంలో
# అప్రమత్తంగా ఉండాలి

- అధికారులు అందుబాటులో ఉండాలి
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



**శామ్, జూలై18(కెరటం ప్రతినిధి)**
వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు రెండు, మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయన్న నేపథ్యంలో ప్రజల అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ప్రకటన చేశారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీస్, నీటిపారుదల శాఖలకు సంబంధించిన అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉండి చెరువులు కుంటలు పొంగి ప్రవహించే చోటుకు జాలర్లు, ప్రజలు, పశువులు వెళ్లకుండా అలాగే గ్రామాలలో పాత మట్టి గోడలు, తడిసి ఉన్న కరెంటు స్తంభాల వద్ద పిల్లలను వెళ్లకుండా, ఎలాంటి ఆస్తి ప్రాణ నష్టం జరగకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా అధికారులు సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. ముంపు ప్రాంతాల ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని ఒక ప్రకటనలో తెలిపారు. వర్షాల వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే ఆకాశము ఉందన్నారు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ఈ సమస్య ఎక్కువగా ఉంటుంది అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



## భట్టిని సన్మానించిన
# కాంగ్రెస్ శ్రేణులు

**పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**

**శామ్, జూలై18(కెరటం ప్రతినిధి)**
కాంగ్రెస్ ను అధికారంలోకి తెచ్చేందుకు పాదయాత్రను చేపట్టిన సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర నలుమూలల నెలకొన్న సమస్యలను వెలుగులోకి తెచ్చిన విషయం తెలిసిందే. కాగా పాదయాత్ర దిగ్విజయం అయిన సందర్బంగా ఎర్రుపాలెం, మధిర మండలాల్లో కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు మల్లు భట్టి విక్రమార్క కు ర్యాలీ ద్వారా ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు మల్లు భట్టికి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా జనరల్ సెక్రటరీ బుక్కా.కృష్ణవేణి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మారబోయిన. హరిబాబు, నర్సింహరావు, కోటేశ్వర రావు, ముత్యాలరావు,సతీష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# మార్కెటింగ్ జిఎంకి ఘన సన్మానం



**శామ్, జూలై18(కెరటం ప్రతినిధి)**
కొత్తగూడెం జిఎం ఆఫీస్ కార్యాలయం నందు ఈ నెల 31న పదవి విరమణ పొందుతున్న జిఎం (మార్కెటింగ్) కే.సూర్యనారాయణకి ఘనంగా పుష్పగుచ్చం, శాలువాలతో కొత్తగూడెం జిఎం ఆఫీస్‌లోని అధికారులందరూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం జిఎం మాట్లాడుతూ కే.సూర్యనారాయణ కంపెనీకి చేసిన సేవను గురించి కొనియాడారు. అతి ముఖ్యంగా కోవిడ్ ప్రబలుతున్న సమయంలో కంపెనీ మొత్తానికి కోవిడ్ కిట్, వ్యాక్సినేషన్, మాస్క్, శానిటైజర్స్ కొనుగోలు చేసి కంపెనీలో ఉన్న అందరూ ఉద్యోగులకు అందేలా చేయడంలో ప్రత్యేక పాత్ర ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలెం రాజు, జిఎం (మార్కెటింగ్) కే.సూర్యనారాయణ, ఏజీఎం (ఈ అండ్ ఎం) వై.రఘురామిరెడ్డి, ఏజీఎం (పర్సనల్) పి.సామ్యూల్ సుధాకర్, ఎస్.ఓ.టు జిఎం జీ.వి.కోటిరెడ్డి, ఏజీఎం(సివిల్) సిహెచ్.రామకృష్ణ, పి.ఓ జి.కే.ఓ.సి శ్రీరమేష్, ఏజెంట్ పివికె.5 ఇంక్లైన్ బి.రవీందర్, ఇంచార్జ్ ఎం.వి.టి.సి బీ.వీ.ఎస్ శర్మ, డీజీఎం (ఐఈడి) ఎన్.యోహాను, డీజీఎం(ఫైనాన్స్) కే.హాన సమలత, డీజీఎం(ఈ అండ్ ఎం) ఆర్ సి హెచ్ పి, వి.వెంకటేశ్వర్లు, ఇంచార్జ్ క్వాలిటీ డిపార్ట్మెంట్ మదనమోహన్, ఇంచార్జ్ ఎన్విరాన్మెంట్ టి.సత్యనారాయణ, ఇంచార్జ్ ఏరియా స్టోర్ కె.వి.ఆర్.ప్రకాష్, హైదరాబాద్ ఆఫీస్ డీజీఎం శ్రీనివాస్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం వెంకటేశ్వర్లు సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ డి. రమణారెడ్డి, ఐటీ మేనేజర్ శేషశ్రీ, సీనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్ బి తౌరియా నాయక్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

